జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 9 | ఫిబ్రవరి | 2026 ♦ పేజీలు : 3

## రైతులకు రైతు భరోసా ఇస్తున్న కాంగ్రెస్ ను గెలిపించండి

- 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సామినేని సుజాత ఇంటింటి ప్రచారంలో.
- డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**మధిర ప్రజా జ్యోతి** ప్రజలకు,అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడే అవకాశం వచ్చిందని, కాంగ్రెస్ కి ఓటు వేసి ప్రజలు అండగా నిలవాలని టిడిపి ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు.ఆదివారం తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఇల్లందులపాడు 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సామినేని సుజాతగెలుపునుకాంక్షిస్తూ కాంగ్రెస్,టిడిపి కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామనాథం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి

మిగతా 2 లో...

- దళితుడని తెలిసి దాడి చేసిన తల్లి, కొడుకు పోతునూక ధనలక్ష్మి, శ్రీకాంత్
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫైనాన్స్ వడ్డీ
- దళితుడిని అడ్డగోలుగా కొట్టిన ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులు
- స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసిన బాధితుడు పడిశాల నాగేశ్వరరావు
- విచారణ చేపట్టిన పోలీసులు



### ఫైనాన్స్ వడ్డీ వ్యాపారి తన కుమారుడుతో కలిసి...
# దళిత యువకుడుపై దాడి

**ముదిగొండ, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన ముదిగొండ ప్రధాన సెంటర్ లో అటో అడ్డా వద్ద రోజు రోజుకు ఫైనాన్స్ వడ్డీ వ్యాపారుల అగడాలు మితిమిరిపోతున్నాయి. ప్రభుత్వానికి విరుద్ధంగా మండల పరిదిలోని పరిసర ప్రాంతంలో అమయాకులకు డబ్బులు అశ చూపి అధిక మొత్తంలో వసూళ్ళు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వటం ఒక పూట లేటు అయిన విచక్షణ రహితంగా దాడి పాల్పడుతున్నారు. మేడేపల్లి గ్రామానికి చెందిన వడ్డీ వ్యాపారం చేస్తున్న తల్లి, కొడుకు పోతునూక ధనలక్ష్మి, శ్రీకాంత్ అధిక వసూళ్లు ఫైనాన్స్ వడ్డీలకు పాల్పడూతు ఆదివారం ముదిగొండ సెంటర్ లో మాధాపురం గ్రామానికి చెందిన అటో డ్రైవర్ పడిశాల నాగేశ్వరరావును తల్లి, కొడుకు డబ్బులు ఇవ్వవా మాదిగ నా కొడక అంటూ గళ్ళ పట్టుకొని కొట్టారు. ఒక సారిగా భయాందోళన గురైన

మిగతా 2 లో...



## మున్సిపాలిటీ కాంగ్రెస్ కే కైవసం...
### - ఎమ్మెల్యే రాగమయి

**గెలుపు దిశలో కాంగ్రెస్ ప్రచారం**

**సత్తుపల్లి ఫిబ్రవరి08(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీకే కైవసం చేసుకుంటుందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 20,21,22,23 వార్డులలో శాసనసభ్యురాలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జోరు ప్రచారం సాగించారు. కౌన్సిలర్ అభ్యర్థులు మందపాటి ప్రభాకర్ రెడ్డి,కమల్ పాషా, మహమ్మద్ రెహనా బేగం, విరివాడ అపర్ణ నాగభూషణం,గెలుపు కోసం కృషి బైపాస్ రోడ్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు నిరుపేదల అభివృద్ధికి దోహదపడతాయని, మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం అవుతుందని గెలుపు ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి,అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీని

మిగతా 2 లో...

## 27ఏళ్ల స్నేహబంధం...

- స్నేహానికి గుర్తుగా క్యాలెండర్ ఆవిష్కరణ
- 1993-98 చంద్రుపట్ల స్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కల్లూరు ఫిబ్రవరి 08: ప్రజా జ్యోతి** మండల పరిధిలోని చంద్రుపట్ల జెడ్ పి ఎస్ ఎస్ (1993-98) నందు పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు 27 సంవత్సరాల తర్వాత ఆప్యాయత, అనురాగాలతో తమ స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సుమారు 60 మంది విద్యార్థులు చంద్రుపట్ల మామిడితోటలో ఆహ్లాదకర వాతావరణంలో 27 సంవత్సరాల తర్వాత చిన్ననాటి అల్లరి పనులను, చిలిపిచేష్టలను గుర్తు చేసుకుంటూ చిరునవ్వులతో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమానికి ముందస్తుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. తమ స్నేహితులు ఏ స్థితిలో ఉన్నారో, వారి ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయో ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులుగా, రైతులుగా, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, ఖమ్మం వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జ్ఞాపకాలను పంచుకున్నారు. గత కొద్దిరోజులుగా తమ

మిగతా 2 లో...

## ప్రజా పాలనలో ప్రజా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం మట్టా

- రోడ్డు షో లో కప్పల బంధానికి వరాల జల్లు



**కల్లూరు జనవరి 08: ప్రజా జ్యోతి:** ఆదివారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం ఒకటో వార్డు కౌన్సిలర్ శ్రీమతి జిల్లెల్ల స్వాతి రెండో వార్డు కౌన్సిలర్ బీరవల్లి మాధవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా మరియు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీని 15 రోజుల్లో ఇస్తానని మాట ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ పౌరు సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట వెంటనే నెరవేర్చి కల్లూరు మున్సిపాలిటీని ప్రజల అబిష్ట మేరకు అందించారు. మంత్రివర్యులు నేడు కల్లూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని 20 వార్డులలో అత్యధిక స్థానాలను గెలుచుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఊరు వాడ వీధులలో సైతం మహిళలు ప్రజలు భారీ సంఖ్యలో బ్రహ్మరథం పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు రెండు సంవత్సరాల కాలంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు పాసు, మహిళలకు పెద్దపీట వేసిన ఏకైక ప్రభుత్వం

మిగతా 2 లో...

# సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ గా చల్లగుళ్ళ



**సత్తుపల్లి ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి) :**సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమాని చల్లగుండ్ల నరసింహారావు ను నియమించినట్లు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నుండి ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎలక్షన్ లో 23 వార్డులు గెలిపించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## బిఆర్ఎస్ ఖాతాలో...ప్రచారంలో దూసుకుపోతున్న దొంతబోయిన వెంకటేశ్వర్లు




**ఖమ్మం వైరా ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :**మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పోటీ చేస్తున్న దొంతబోయిన వెంకటేశ్వర్లు ప్రచారంలో దూసుకుపోతున్నా రు. ఆదివారం ఆయన ఇంటింటికి తిరుగుతూ, కారు గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను కోరుతున్నారు. ప్రతి ఒక్కరిని అన్నా తమ్ముడు అక్క చెల్లి అంటూ ఆ ప్యాయంగా పలకరిస్తూ, వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. తన గెలుపు ఖా యంగా ప్రచారంలో నిమగ్నమైన మెజారిటీ కోసం ప్రయత్నం చేస్తున్నా రు.11వ వార్డు ప్రజలు దొంత పోయిన గెలుపు ఖాయంగా, చెప్పుకుంటున్నా రు. ఇప్పటికే గెలుపు ఖాయం అయిందని మెజారిటీ ఎంత వస్తుంది అనేదానిమీదనే చర్చ జరుగుతుంది. జనరల్ సీట్లో బీసీ అభ్యర్థి పోటీ చేసి గెలుపు ఖా యంగా ప్రజల మెప్పు పొందటం సామాన్య విషయం కాదు, అయినప్పటికీ దొంత బోయిన వెంకటేశ్వర్లు, పోటీలో ఉండటంతో కులాలకు అతీతంగా, కారుకు ఓటు వేయడానికి ప్రజలు సిద్ధమయ్యారు, గెలుపు వెంకటేశ్వర్లు గెలుపు సునాయాసంగా మారింది. బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అధికార పార్టీకి దీటుగా ప్రచారం నిర్వహిస్తూ, ఆర్థికంగా కూడా నిలబడటంతో, జనరల్ లో బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన వెంకటేశ్వర్లు భారీ మెజార్టీతో గెలిచే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలు,ఆరు గారంటీలు అమలు చేస్తానని ప్రజలను మోసం చేసిన తీరుని, వెంకటేశ్వర్లు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన, కాంగ్రెస్ ని నమ్మొద్దని, తనను గెలిపిస్తే వార్డుని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని వెంకటేశ్వర్లు ప్రజలను అభ్యర్థిస్తున్నారు. అధిక నిధులు తీసుకొచ్చి వార్డునీ సుందరీ కారణంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. ప్రచారంలో ఆయనతో పాటు యువకులు, మహిళలు, వార్డు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా ఇస్తున్న కాంగ్రెస్ ను గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి...)

రెండేళ్ల కాలంలోనే పేదలకు సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఉచిత బస్సు,ఉచిత కరెంట్,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు,పట్టణాల అభివృద్ధి,ప్రజలకు సంక్షేమం అందిస్తూ,ప్రజా సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలిచి మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్,టిడిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని,త్వరలో పెన్షన్లు మంజూరు అవుతాయని తెలిపారు.అలాగే గడిచిన రెండేళ్లలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని,ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిరని నిలబెట్టేందుకు నిధులు మంజూరు చేయిస్తున్నారు అని తెలిపారు.ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా,నిబద్ధత గల కాంగ్రెస్,టిడిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరి శేఖర్ బాబు, టిడిపి నాయకులు మార్నీడు పుల్లారావు, టిడిపి నాయకులు వేమూరి సునీల్,ఎస్. నాగేశ్వరావు,దెందుకూరు మాజీ సొసైటీ కోట వెంకటకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, అనిల్ నెహ్రూ, కరవేద సుధాకర్,డివిజన్ అధ్యక్షులు సామినేని రామనాథం,వార్డు ఇంచార్జ్ నెల్లూరి రవి,బోడెపుడి గోపీనాథ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట డేవిడ్, గద్దల కృష్ణ,తాళ్లూరు రాధా కుమార్,తాళ్లూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాల స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డా. కోట రాంబాబు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలో బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఈ రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు ప్రారంభించారు. టోర్నమెంట్ కు హాజరైన రెండు రాష్ట్రాల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యువత క్రీడలు ఆడటం వల్ల మానసికంగా ఉల్లాసంగా ఉండటమే కాకుండా శారీరకంగా దృఢంగా ఉంటారు అని అన్నారు. అనంతరం వారితో కలిసి కొంచెం సేపు క్రికెట్ ఆడారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ శీలం శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు శీలం వెంకటరామిరెడ్డి, నన్నపనేని రామారావు, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి మారపాక బాబురావు, మేకల రమేష్, నరేష్, శేసిరెడ్డి, కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వాదించిన పగడాల మంజుల



**కారేపల్లి, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గుట్టకిందగుంపు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉండం రాఘవులు మనవరాళ్ల ఓణీల ఫంక్షన్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిద్దేవారిగూడెం సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్,గుట్టకిందగుంపు ఉపసర్పంచ్ పఠాన్ ఖాసీం ఖాన్, లక్ష్మీనర్సు, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ చేసిన సర్పంచ్ టోని



**కారేపల్లి, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన తాల్లూరి సుందర్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినాడు. ఆదివారం సింగరేణి గ్రామ సర్పంచ్ మేదర టోనీ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భరోసా కల్పించారు. వారి కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ యూత్, తదితరులు పాల్గొన్నారు.

## 27ఏళ్ల స్నేహబంధం

(మొదటి పేజీ తరువాయి...)

మిత్రులందరి ఫోటోలు సేకరించి 2026 క్యాలెండర్ ని స్నేహానికి గుర్తుగా ఆవిష్కరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి సతీష్, జానపాటి రోజ్ వేణు, డేగల నాగేశ్వరరావు, చప్పిడి నారాయణరావు, నరసింహారావు, పైళ్ళ నాగేశ్వరరావు, లింగనబోయిన పుల్లారావు, రామదాసు, కిషోర్, కోటేశ్వరరావు, ఆంజనేయులు, ప్రభాకర్, గోపాలరావు, అర్జున్ రావు, గంధం రామారావు, నర్సిరెడ్డి, పరిగడుపు శ్రీనివాసరావు, సందీప్, నరసింహారావు, జివి రామారావు, వెంకటాచారి, మాధవరావు, కిషోర్, సిలార్, సాహెబ్, దేవదానం, శ్రీనివాసరావు, పుల్లారావు, కృష్ణయ్య, నాగమణి, సుమలత, భూలక్ష్మి, శిరోమణి, శిరీష, గోవర్ధన, అమరావతి, తిరుమలేశ్వర, సుజాత, సునీత, లక్ష్మి, కృష్ణకుమారి, వీరయ్య, శ్రీనివాసరావు, నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడుపై దాడి

(మొదటి పేజీ తరువాయి...)

బాధితుడు పడిశాల నాగేశ్వరరావు వదలండి వదలండి నన్ను కొడితే బాగోదు అనటంతో మరింత రెచ్చిపోయిన తల్లి, కొడుకు విచక్షణ రహితంగా స్థానికులు చూస్తుండగానే దాడి చేశారు. ఇట్టి విషయంపై బాధితుడు స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్ హెచ్ ఓ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు.

**ప్రభుత్వాలు హెచ్చరిస్తున్న రెచ్చపోతున్న ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులు**

ప్రభుత్వాలు పలుమార్లు ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులను అధిక వసూళ్ళలకు పాల్పడి అమాయకుల అవసరాలను ఆసరా చేసుకొని శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పలుమార్లు హెచ్చరించిన కూడా ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులలో మాత్రం ఎటువంటి మార్పు రావటం లేదు. వీళ్ళ టార్గెట్ అమాయకుల అవసరాలను అసరా చేసుకొని డబ్బులు ఆశలు చూపి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్ళలకు పాల్పడుతున్నారు. కొంచెం డబ్బులు ఇవ్వటం అయిన వారిని ఎక్కడ పడితే అక్కడ తీవ్ర ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పది మందిలో, కుటుంబ సభ్యుల మధ్య వంద రూపాయలకు కూడా పరువు తీసి తీవ్ర మనోవేదనలకు గురిచేస్తున్నారు. ఇటువంటి వ్యాపారాలపై ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకొవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపాలిటీ కాంగ్రెస్ కే కైవసం...

(మొదటి పేజీ తరువాయి...)

గెలిపిస్తేనే అభివృద్ధికి ఇబ్బంది ఉండదు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడితే అభివృద్ధి ఎలా ఉంటుందో అతి తక్కువ కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రజాపాలన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే విధంగా పరిపాలన అందించారని తెలిపారు. నిరుపేదల అభివృద్ధికి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని,ప్రతి ఒక్కరికి ఓటు విలువను తెలియచెప్పారు. పలువురు అభ్యర్థులను బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, నాయకులు వార్డ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం మట్టా

(మొదటి పేజీ తరువాయి...)

కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు సన్న రకాలకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు రుణమాఫీ రైతుల రుణాలు రైతు బీమా వంటి పథకాలను 500రూపాయలకే గ్యాస్ అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో 200 యూనిట్లు విద్యుత్ వినియోగించుకునే నిరుపేదలకు ఉచిత కరెంటు ని అందించిన భారతదేశ చరిత్రలోనే ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. శీనన్న ఇచ్చిన మాట కల్లూరు మున్సిపాలిటీలో ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల ప్లేస్ లేనివారికి ఒకే కుటుంబంలో రెండు లేక మూడు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్న వారికి ఇంటి పైన ఇల్లు ఇందిరమ్మ ఇల్లును నిర్మించేందుకు శీనన్న కల్లూరు మున్సిపాలిటీకి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చారని సైడ్ డ్రైనేజీలు త్రాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కల్లూరు మున్సిపాలిటీని సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి మరియు శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు శీనన్న ఇచ్చిన మాట కల్లూరు మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, కప్పల బంధం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినది మొదలు ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదేవిధంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాలని తెలియజేశారు.ఆరు గ్యారంటీలు,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,మహాలక్ష్మీ పథకాల అమలును గురించి వివరించడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని కోరారు.నిరుపేదలకు విద్య,వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు తదితర అభివృద్ధి పనులు సాధిస్తున్న పురోగతిని ప్రజలలోకి విరివిగా వివరించాలని తద్వారా మున్సిపాలిటీల లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను ఎన్నుకోవాలని అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పీసీసీ స్క్రీనింగ్ కమిటీ ప్రజాబలం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసిందని అన్నారు. ప్రస్తుతం ఆయనకు రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు మరియు సహచర మంత్రి వర్యుల ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుపుతున్నారని,క్షేత్ర స్థాయిలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే సేవ చేయాలనే తపన ఉన్న నాయకులన్నీ ఎన్నుకోవాలని సూచించారు.పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు జరిగేలా అధికారులకు సహకరిస్తూ మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా కాంగ్రెస్ శ్రేణులు అందరు కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా కృషి సల్పాలని ,అభ్యర్థుల విజయానికి పాటు పడాలని అన్నారు. పార్టీ లైన్ దాటవద్దని చింపాటి పొరపొచ్చాలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకుందామని అందరం కలిసి గెలుపే లక్ష్యంగా పని చేద్దామని అన్నారు.

## హస్తం గుర్తుపై ఓటు వేయండి మీ సేవకుడిగా గెలిపించండి... జొన్నలగడ్డ

- అధిష్టానం,గ్రామ పెద్దలు అండదండలు ఉన్నాయి ఆశీర్వదించండి.. గెలిపించండి







**సత్తుపల్లి ఫిబ్రవరి08 (ప్రజా జ్యోతి):** అధిష్టానం ఆదేశాల మేరకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, వార్డు పెద్దలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరి అండదండలు ఉన్నాయి వార్డు ప్రజలు ఆశీర్వదించి, గెలిపిస్తే సదా మీ సేవలో ముందు ఉంటానని,16 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలు ఉంటేనే నేను గెలుస్తానని,మీ వార్డు సభ్యుడిగా,మీ సేవకుడిగా ప్రతి ఒక్కరు ఆశీర్వదించి, ఈనెల 11న జరిగే ఎలక్షన్లో హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇప్పటికే ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం అందిందని, సమస్యలు లేని 16 వ వార్డుగా అభివృద్ధిలో ముందు ఉంచి,ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ప్రచారం కొనసాగించారు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని, ఓటర్ మహాశయులకు వేడుకొన్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు కూడా అండగా ఉన్నారని,ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మిక్కిలి వేడుకొన్నారు. ఈ ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## జోరు ప్రచారంలో 7వ వార్డు అభ్యర్థి... మహమ్మద్ నసీమా షరీఫ్

- ఆదరించండి.. గెలిపించండి ప్రజాసేవలో ముందు ఉంటాను ....నసీమా



**సత్తుపల్లి ఫిబ్రవరి08(ప్రజా జ్యోతి ):** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎలక్షన్ సమయం దగ్గర పడుతూ ఉండటంతో,వార్డు అభ్యర్థులు ప్రచారాలను జోరుగా సాగిస్తున్నారు.7వ వార్డ్ అభ్యర్థి మహమ్మద్ నసీమా షరీఫ్ ఆదివారం గెలుపు దిశలో ప్రచారాన్ని ముమ్మరంగా సాగించారు. ఆమె మాట్లాడు తూ ప్రజా సేవలో ఎప్పటినుంచో మా కుటుంబం ప్రజలకు సేవ చేస్తుందని, రాజకీయంగా మీకు సేవ చేసే అదృష్టం కల్పించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అధిష్టానం,పెద్దలు వార్డు సభ్యులు ఎంతో సహకరించి మాకు వార్డ్ కౌన్సిలర్ గా సేవ చేసేందుకు భాగ్యం కల్పించాలని, వార్డు ప్రజలు ఆశీర్వదించి,అభినందించి గెలిపిస్తే ఇంకా అభివృద్ధిలో ఏడవ వార్డు పురోగతిని మారుస్తామని, ప్రచారం సాగించారు. అభివృద్ధి కోసం మా కుటుంబం కట్టుబడి ఉందని,సమిష్టి నిర్ణయాలతో అభివృద్ధి పదం వైపు అడుగులు వేద్దామని, ప్రతి ఒక్కరిని వేడుకొన్నారు. ఈనెల 11 జరిగే మున్సిపల్ ఎలక్షన్లో హస్తం గుర్తుపై ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలు,సీనియర్ నాయకులు, 7వవార్డు సభ్యులు ఉన్నారు.

## 15వ వార్డు సిపిఐ దే..

- కాంగ్రెస్ అభ్యర్థి రామ్ పూడి రాజ్యలక్ష్మి ఎదురీత..



**ఖమ్మం వైరా ,ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సిపిఐ అభ్యర్థి నల్లమోతు శైలజ ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డు ప్రజలతో మమేకమై అక్క, చెల్లి, అన్న, తమ్ముడు, బాబాయి, తాతయ్య అంటూ అందరినీ కలుపుగోలుగా పలకరిస్తూ, ఓట్లు అడుగుతున్నారు. నల్లమోతు సురేష్ సతీమణి శైలజ వినూత్నంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. తిద్దిపూడి గ్రామంలో సురేష్ కి సౌమ్యుడు, నీతిమంతుడు అనే పేరు ఉంది. ఆయన 15 వార్డులో సులభంగా గెలుస్తాడని వార్డు ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజ్యలక్ష్మి మామ రాంపూడి రోశయ్యకి ప్రజల్లో వ్యతిరేకత ఉండటంతో కాంగ్రెస్ గెలుపు కష్టంగా మారింది. మొదటి నుండి దిద్దుపూడి సిపిఐ గ్రామంగా పేరు ఉంది. ఆ పార్టీ నుండి సురేష్ సతీమణి అభ్యర్థి కావడంతో గెలుపు సులభమైనది. బిఆర్ఎస్, సిపిఎం, తెలుగుదేశం, మద్దతు ఉండటంతో ఆమె గెలుపు నల్లేరు మీద నడకే నాని వార్డు ప్రజల్లో ప్రచారం జరుగుతుంది.

## గురవమ్మ తల్లి గుడికి బోర్ వేయించిన పర్సా కుటుంబం



**కారేపల్లి, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామం లో శ్రీ గురువమ్మ తల్లి జాతర సందర్భంగా,జలబిందెల కార్యక్రమానికి గ్రామంలోని ముదిరాజు యువకులు నీళ్లు తీసుకెళ్లే బావి కాలక్రమేనా పూడిపోయింది,దీన్ని దృష్టిలో పెట్టుకుని అమ్మ వారి జాతరకు జలబిందెల, బలి అన్నం వండడానికి పర్సా వారి కుటుంబ సభ్యులు వారి అమ్మ నాన్న , సూర్య ప్రకాష్, ఛాయాదేవి గార్ల జ్ఞాపకార్థం ఈ రోజు బోర్ వేయించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గుడి కమిటీ సభ్యులు, పరస కుటుంబ సభ్యులకు కృతజ్ఞలు తెలిపారు ఈ కార్యక్రమంలో పర్సా కుటుంబ సభ్యులు,రాధ కృష్ణ, హేమ చందర్ రావ్,ప్రకాష్ దత్తు(సాయి), శేష గిరి రావు, రాఘువేంద్ర రావు , కాంగ్రెస్ నాయకులు మల్లెలనాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం,సముద్రాల వీరన్న,గ్రామస్తులు పెద్దలు పులకాని సత్తి రెడ్డి, మద్యనపు శ్రీను,భోగిన్ని రంగయ్య, రాయల సురేష్, తానం శ్రీనివాస్ రెడ్డి,అప్పారావు, అజ్మీరా తవూరియా, ముక్క సీతారాములు, బుగ్గ సంపత్ పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మండల నాయకులు



**వేంసూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి:** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్లు ప్రచారం జోరుగా కొనసాగుతుంది కాంగ్రెస్ పార్టీ తరఫున మంత్రులు ప్రచారం చేస్తున్నారు అలాగనే టిఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారి ప్రచారంలో ఉన్నారు మీరే కాకుండా వేంసూరు మండలం నాయకులు కూడా సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు మండలం నుంచి అనేక గ్రామాల నుండి నాయకులు మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్నారు కాంగ్రెసు మరియు టిఆర్ఎస్ నాయకులు వేంసూర్ మండలం నుంచి వెళ్లి సత్తుపల్లి పట్నంలో ప్రతి వార్డులో ప్రచారం చేస్తున్నారు మొత్తానికి మునిసిపాలిటీ సమరంలో గెలుపు ఎవరితో వేచి చూడాల్సి ఉంది.

## మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ నాయకులు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మేడారం వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజుల గద్దెలను దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమములో మార్తి వెంకటరామయ్య, చిగురుపాటి పర్షవర్ధన్ , షేక్ మహబూబ్ పాషా, గరిడేపల్లి నాగరాజు, గుండా నరేష్, షేక్ షాజహాన్, తంగెల్ల నరేష్, మార్తి భరత్, షేక్ సైదా, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ లాల్ పాషా , రావూరి సాయి, బచ్చలకూరి వీరబాబు, బచ్చలకూరి సాయి , వెలిశాల సతీష్, సొంటి కార్తీక్ ,మామిడి యుగంధర్ ,పాల్గొన్నారు .

## మద్యం మత్తులో ఓ వ్యక్తి వీరంగం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో ఆదివారం మద్యం మత్తులు ఓ యువకుడు హల్చల్ చేశారు స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి నెలకొండపల్లి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగి బైక్ పై కూసుమంచి రోడ్డు లో వెళుతున్నారు. దాని ముందు ఉన్న బొలేరా వాహనను ఢీకొట్టాడు.అంతటి తో ఆగకుండా వారిపై వాదనకు దిగి వీరంగం సృష్టించాడు. దీంతో బాధితులు 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీసులు మద్యం మత్తులో ఉన్న సదరు వ్యక్తిని అదుపులో తీసుకున్నారు.